తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
05 మే 2026
సంపుటి 03
సంచిక 207
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com

# దేశ రాజకీయాల్లో కొత్త దిశ

- రాష్ట్రాలవారీగా విభిన్న తీర్పులు
- అస్సాం, పుదుచ్చేరిలో బీజేపీ ప్రభంజనం
- కేరళలో కాంగ్రెస్ దూకుడు.. తమిళనాడులో టీవీకే సంచలనం
- పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ భారీ ఆధిపత్యం



డెస్క్, మే 04 దేశంలోని పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్పష్టమవడంతో రాజకీయ పటంలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రతి రాష్ట్రంలో ఓటర్లు ఇచ్చిన తీర్పు వేర్వేరు రాజకీయ ధోరణులను ప్రతిబింబిస్తూ, అభివృద్ధి, మార్పు, ప్రత్యామ్నాయాల వైపు ప్రజలు మొగ్గుచూపినట్లు ఫలితాలు తెలియజేస్తున్నాయి.అస్సాం రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ చరిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 126 స్థానాల్లో ఏకంగా 101 సీట్లు గెలుచుకుని పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ నాయకత్వంపై ప్రజలు మరోసారి విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కేవలం 21 స్థానాలకు పరిమితమవగా, ఇతరులు 4 స్థానాల్లో మాత్రమే గెలుపొందడం గమనార్హం.

పుదుచ్చేరిలో కూడా బీజేపీ ఘన విజయాన్ని సాధించింది. మొత్తం 30 స్థానాల్లో 17 సీట్లు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీ దిశగా అడుగులు వేసింది. అభివృద్ధి, స్థిరత్వం అంశాలపై ప్రజలు మద్దతు ఇవ్వడం ఈ ఫలితాల్లో కనిపిస్తోంది.

కేరళలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 140 స్థానాల్లో 98 సీట్లు గెలుచుకుని అధికారంలోకి వచ్చింది. ఎల్డీఎఫ్ కూటమి 35 స్థానాలకు పరిమితమవగా, బీజేపీ 3 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ప్రజలు మార్పు కోరుకుంటూ కాంగ్రెస్ వైపు మొగ్గుచూపినట్లు స్పష్టమైంది.

తమిళనాడులో తమిళగ వెట్రి కళగం పార్టీ సంచలన విజయాన్ని నమోదు చేసింది. పార్టీ అధినేత విజయ్ నాయకత్వంలో టీవీకే 234 స్థానాల్లో 110 సీట్లు గెలుచుకుని కొత్త రాజకీయ శక్తిగా ఎదిగింది. అన్నా డీఎంకే 53 స్థానాలతో రెండో స్థానంలో నిలిచింది.

పశ్చిమ బెంగాల్లో బీజేపీ ఘన విజయం సాధించి 294లో 200 స్థానాలు గెలుచుకుంది. తృణమూల్ కాంగ్రెస్ 87 స్థానాలకు పరిమితమవగా,

మిగతా 2వ పేజిలో..



## కేరళలో యూడీఎఫ్ విజయంపై రేవంత్ రెడ్డి అభినందనలు

- అసాధారణ విజయం సాధించిన కాంగ్రెస్ కూటమి
- జాతీయ నేతలకు ప్రత్యేక అభినందనలు
- ప్రజాస్వామ్య విలువలకు ప్రజల మద్దతు స్పష్టం

హైదరాబాద్, మే 04 కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి సాధించిన విజయంపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, కూటమి సాధించిన విజయం అసాధారణమని పేర్కొన్నారు.

ఈ విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలుపుతూ రాహుల్ గాంధీ,

మిగతా 2వ పేజిలో..



## సాంకేతిక ఆధిపత్యమే భవిష్యత్ యుద్ధాలకు కీ

- రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు
- టెక్నాలజీకి వేగంగా అలవాటు పడిన దేశానికే పైచేయి
- రక్షణ పరిశోధనలకు ప్రభుత్వ ప్రాధాన్యం
- రికార్డు స్థాయికి చేరిన రక్షణ ఉత్పత్తి, ఎగుమతులు

న్యూఢిల్లీ, మే 04 సాంకేతికత ఆధారిత ప్రపంచంలో భవిష్యత్ యుద్ధాలకు సిద్ధంగా ఉండాలంటే పరిశోధన, వినూత్నత కీలకమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. నార్త్ టెక్ సింపోజియంలో ఆయన మాట్లాడుతూ సాంకేతిక విప్లవానికి వేగంగా

మిగతా 2వ పేజిలో..

## అకాల వర్షాలపై అప్రమత్తం

- ధాన్యం కొనుగోళ్లు విజయవంతంగా పూర్తి చేయాలి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- జిల్లా కలెక్టర్లతో అత్యవసర వీడియో కాన్ఫరెన్స్
- రబీ సీజన్‌లో భారీ ధాన్యం రాకకు సన్నాహాలు
- గిడ్డంగులు, రవాణా, టార్పాలిన్లపై ప్రత్యేక ఆదేశాలు

2వ పేజిలో..



## రైతుల పరిస్థితి దయనీయంగా మారింది..

- సదాశివపేటలో కేటీఆర్ ఆవేదన
- కొనుగోలు కేంద్రంలో రైతులతో ప్రత్యక్షంగా చర్చ
- రైతుబంధు ఆలస్యంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు
- మద్దతు ధరకు పంటల కొనుగోలు చేయాలని డిమాండ్

సంగారెడ్డి, మే 04 : రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం ఎ. రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు నష్టమే జరుగుతోందని ఆయన విమర్శించారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పంటలను కొనకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు ఎప్పుడూ సమయానికి ఇవ్వలేదని కేటీఆర్ ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మాయమాటలు చెప్పి మోసం చేసిందని మండిపడ్డారు.మాజీ సీఎం కేసీఆర్ హయాంలో రైతులకు సమయానికి రైతుబంధు ఇచ్చిన చరిత్ర ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పంటల కొనుగోలులో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు సహాయం చేసిన ప్రభుత్వం అదే అని తెలిపారు. ప్రస్తుతం వరి, జొన్నలు, శనగ వంటి పంటలకు మద్దతు ధర ఇవ్వడం లేదని కేటీఆర్ విమర్శించారు. రైతుల పంటలను వెంటనే కొనుగోలు చేసి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. వచ్చే వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అవసరమైతే నిరసనలు చేపట్టి ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు.

# తమిళనాడులో టీవీకే సంచలన జయభేరి

- 110 సీట్లతో రాజకీయ పటంలో భారీ మార్పు
- టీవీకే 110 స్థానాలు గెలుపు.. రాష్ట్ర రాజకీయాల్లో కొత్త శకం
- అన్నా డీఎంకే 53 సీట్లకు పరిమితం
- ప్రజల తీర్పు మార్పు, ప్రత్యామ్నాయానికి స్పష్టమైన సంకేతం



చెన్నై, మే 04 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమిళగ వెట్రి కళగం పార్టీ సంచలన విజయాన్ని నమోదు చేసింది. పార్టీ అధినేత విజయ్ నాయకత్వంలో టీవీకే మొత్తం 234 అసెంబ్లీ స్థానాల్లో 110 స్థానాలు గెలుచుకుని రాష్ట్ర రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించింది. ఈ ఫలితాలు తమిళనాడు రాజకీయాల్లో కొత్త దిశను సూచిస్తున్నాయి.

ఎన్నికల లెక్కింపు ప్రారంభం నుంచే టీవీకే స్పష్టమైన ఆధిక్యంలో కొనసాగింది. కీలక నియోజకవర్గాల్లో వరుస విజయాలతో పార్టీ భారీ మెజారిటీ దిశగా దూసుకెళ్లింది. తక్కువ కాలంలో ఏర్పాటైన పార్టీ ఇంత పెద్ద స్థాయిలో విజయం సాధించడం రాష్ట్ర రాజకీయ చరిత్రలో అరుదైన ఘటనగా విశ్లేషకులు పేర్కొంటున్నారు.

అన్నా డీఎంకే పార్టీ ఈ ఎన్నికల్లో 53 స్థానాలు గెలుచుకుని రెండో స్థానంలో నిలిచింది. గతంలో రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన ఈ పార్టీ

మిగతా 2వ పేజిలో..

## దేశ రాజకీయాల్లో కొత్త దిశ

కాంగ్రెస్ కేవలం 2 స్థానాల్లో మాత్రమే గెలుపొందింది. రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి.ఈ ఫలితాలు దేశ రాజకీయాల్లో కీలక మార్పులకు సంకేతాలుగా నిలుస్తున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో అధికార పార్టీలపై విశ్వాసం కొనసాగగా, మరికొన్ని చోట్ల ప్రజలు స్పష్టమైన మార్పును కోరుకున్నారు. మొత్తం మీద, అభివృద్ధి, పారదర్శక పాలన, బలమైన నాయకత్వం వైపు ఓటర్లు మొగ్గుచూపినట్లు ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

## తమిళనాడులో టీవీకే సంచలన జయభేరి

ప్రభావం తగ్గినట్లు ఫలితాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఇతర సంప్రదాయ పార్టీలకు కూడా ఈ ఎన్నికలు గట్టి హెచ్చరికగా మారాయి. టీవీకే పార్టీ ఒంటరిగా పోటీ చేయడం ఈ ఎన్నికల్లో ప్రత్యేకంగా నిలిచింది. ఎలాంటి కూటమి లేకుండానే ప్రజల్లోకి వెళ్లి తన అజెండాను, సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయడంలో పార్టీ విజయవంతమైంది. ఈ వ్యూహం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచి భారీ ఫలితాలకు దారి తీసినట్లు రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

గ్రామీణ ప్రాంతాలు మాత్రమే కాకుండా పట్టణాల్లో కూడా టీవీకేకు విస్తృత మద్దతు లభించింది. ముఖ్యంగా యువత, తొలి ఓటర్లు పార్టీ వైపు ఆకర్షితులయ్యారు. ఉపాధి, అభివృద్ధి, పారదర్శక పాలన వంటి అంశాలు ప్రజలను ప్రభావితం చేసినట్లు తెలుస్తోంది.ఈ ఎన్నికల్లో ప్రజలు సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా ప్రత్యామ్నాయాన్ని ఎంచుకున్నారని ఫలితాలు సూచిస్తున్నాయి. మార్పు కోరుకున్న ఓటర్లు టీవీకేకు భారీ మద్దతు ఇచ్చారు. ఇది భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాలకు కొత్త దిశను నిర్దేశించే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ ఫలితాలతో తమిళనాడులో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. టీవీకే రాష్ట్రంలో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించడంతో ప్రభుత్వం ఏర్పాటుపై స్పష్టత ఏర్పడింది. పార్టీ నాయకత్వం ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన అందిస్తామని పేర్కొంటోంది..తమిళనాడులో టీవీకే సాధించిన 110 సీట్ల భారీ విజయం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న రాజకీయ ఆధిపత్యానికి సవాల్ విసురుతూ, కొత్త శక్తిగా టీవీకే ఎదగడం దేశ రాజకీయాల్లో కూడా ప్రాధాన్యం సంతరించుకుంది.

## సాంకేతిక ఆధిపత్యమే భవిష్యత్ యుద్ధాలకు కీ



అనుగుణంగా మారిన దేశానికే భవిష్యత్ యుద్ధాల్లో నిర్ణయాత్మక ఆధిక్యం లభిస్తుందని అన్నారు. రక్షణ పరిశోధనలను ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ఇప్పటివరకు రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ ద్వారా 2,200కుపైగా సాంకేతికతలను పరిశ్రమలకు బదిలీ చేసినట్లు తెలిపారు. దీని ద్వారా దేశీయ పరిశ్రమలకు ఊతం లభించిందని చెప్పారు. డైరెక్టెడ్ ఎనర్జీ, హైపర్సోనిక్ ఆయుధాలు, అండర్‌వాటర్, స్పేస్ టెక్నాలజీ, క్వాంటం టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో మరింత పురోగతి సాధించాలని ఆయన సూచించారు. భవిష్యత్ యుద్ధాలు ఈ రంగాలపైనే ఆధారపడతాయని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ ఉదాహరణగా తీసుకుని, భారతదేశం యుద్ధ విధానాల్లో జరుగుతున్న మార్పులను అర్థం చేసుకుని సాంకేతికతను ధైర్యంగా వినియోగిస్తున్నదని ఆయన అన్నారు.

రక్షణ ఉత్పత్తి రంగంలో దేశం రికార్డు స్థాయిని నమోదు చేసిందని, 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.1.54 లక్షల కోట్ల ఉత్పత్తి సాధించగా, రక్షణ ఎగుమతులు రూ.38,424 కోట్లకు చేరినట్లు తెలిపారు. ఈ వృద్ధి మరింత వేగంగా కొనసాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశ భద్రతను బలోపేతం చేయడంలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో నిరంతర పెట్టుబడులు అవసరమని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

## కేరళలో యూడీఎఫ్ విజయంపై రేవంత్ రెడ్డి అభినందనలు

మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, కేసి వేణుగోపాల్, దీపాదాస్ మున్షీల పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావించారు. తాను కేరళలో ప్రచారంలో పాల్గొన్న సమయంలో అక్కడి ప్రజలు చూపిన ఆదరణను గుర్తు చేసుకున్న ఆయన, యూడీఎఫ్ మద్దతుదారులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లో ప్రగతిశీల విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి బలంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు.ఈ రెండు రాష్ట్రాలు అభివృద్ధిని విశ్వసిస్తాయని, ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో ఎదుర్కొన్న సవాళ్లను అధిగమించి కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని అందించడంతో కొత్త భవిష్యత్తుకు నాంది పలికారని అన్నారు. ఇదే విషయంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఈ విజయం ప్రజాస్వామ్య విలువలపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని తెలిపారు. యూడీఎఫ్‌కు కేరళ ప్రజలు ఇచ్చిన మద్దతు ఆనందదాయకమని పేర్కొన్నారు.రాష్ట్ర మంత్రి అజారుద్దీన్ కూడా స్పందిస్తూ ప్రజలు చాలా స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన అందించాలనే సంకల్పానికి ఈ విజయం బలాన్నిచ్చిందని అభిప్రాయపడ్డారు.



# అకాల వర్షాలపై అప్రమత్తం

హైదరాబాద్, మే 04 రాష్ట్రంలో అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కీలక సూచనలు జారీ చేశారు. రబీ 2025--26 సీజన్‌లో పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశమున్నందున మే నెలను కీలకంగా భావించి ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసే ప్రమాదం ఉన్నందున రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమీక్షలో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, క్రీడలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో సమన్వయం కీలకమని మంత్రి పేర్కొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. మే నెల మొత్తం ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గిడ్డంగులు సరిపడా ఉండేలా చూడాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు నిల్వ సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని, లారీలు, గన్నీలు కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా పర్యవేక్షణ పెంచాలని పేర్కొన్నారు. అకాల వర్షాల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా కొనుగోళ్లు పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించారు.

# బిజెపికి మరింత శక్తి !

హైదరాబాద్, మే 4 బెంగాల్,తమిళనాడు, కేరళం ప్రజలు మార్పు కోరుకున్నారు. ఈ మార్పు ఎక్కువగా బిజెపికే లాభించింది. ముఖ్యంగా బెంగాల్, తమిళనాట పాలకుల అహంకారంపై ప్రజలు అంకుశం దింపారు. కేవలం కుటుంబ పాలనతో ప్రజలను విస్మరించిన మమత, స్టాలిన్‌లకు ప్రజలు గట్టి బుద్ది చెప్పారు. బిజెపికి కొత్త శక్తిని ఇచ్చారు. దేశమంతా ఎన్నికల ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూసినా..అందరి దృష్టి కేవలం బెంగాల్‌పైనే ఉంది. బెంగాల్లో మమతా బెనర్జీని బిజెపి మట్టికరిపిస్తుందా లేదా అని ఎదురు చూశారు. అనుకున్నట్లుగానే, మోడీ, అమిత్ షా ద్వయం బెంగాల్లో కూడా పాగా వేశారు. అస్సాంలో పట్టు నిల్పుకున్నారు. కలకత్తా కాళీ కరుణించింది. బిజెపికి పగ్గాలు అప్పగించిది. ఇక డబుల్ ఇంజిన్ సర్కార్ అక్కడా మార్పు కోసం యత్నించ నుంది. దేశంలో నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతానికి జరిగిన ఎన్నికల ఫలితాలు మార్పును సూచించాయి. ఎగ్జిట్ పోల్స్‌కు భిన్నంగా ఫలితాలు వచ్చాయి. బిజెపి, కాంగ్రెస్ ఖాతాలో మరో రాష్ట్రం పడగా, తమిళనాడులో టివికె పార్టీ తొలి ప్రయత్నంలోనే అధికారం దక్కించుకోబోతోంది. ఇక్కడ డిఎంకె మళ్లీ విజయం సాధిస్తుందన్న అంచనాలు తలకిందులయ్యాయి. కేరళంలో దశాబ్దం తరవాత కాంగ్రెస్ కూటమి అధికారం లోకి రాబోతోంది. ఇక అసోం, పాండిచ్చేరిలో బిజెపి అధికారం నిలుపుకుంది. మొత్తంగా బెంగాల్లో మమత, తమిళనాట స్టాలిన్‌ల అహంకారంపై ప్రజలు అంకుశం దింపారు. ఇది వారి స్వయంకృత ఓటమిగానే చూడాలి. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు కేరళం విజయం ఆ పార్టీకి ఊరటనిచ్చే అంశం. తమిళనాట పార్టీ పెట్టిన రెండేళ్లలోనే అధికారం చేపట్టబోతున్న విజయ్ ఓ రకంగా చరిత్ర సృష్టించారనే చెప్పాలి. నిరంకుశంగా పాలించడంతో పాటు కేవలం దక్షిణాది, హిందీ వ్యతిరకత ప్రదర్శించిన డిఎంకెకు ప్రజలు గుపాఠం చెప్పారు. బెంగాల్లో మమతా బెనర్జీ ఏకపక్ష రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. బంగ్లాదేశ్‌కు సరిహద్దు రాష్ట్రంగా ఉన్న బెంగాల్లో అవినీతి, అధికార దురహంకారం పెచ్చుమీరాయి. 15 ఏళ్లపాటు రాజ్యమేలిన బెంగాల్లో మమతా బెనర్జీ రాష్ట్రాన్ని మాఫియా కోటగా తయారు చేసుకున్నారు. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ లేదు. ఓట్ల కోసం అక్ర చొరబాటుదారులను చేరదీశారు. వారికి ఆధార్ కార్డులు, ఓటరు కార్డులు మంజూరయ్యాయి. బంగ్లా వసలదారుల పెత్తనంలో సొంత రాష్ట్రం ప్రజలు నలిగి పోయారు.



పరాయి ప్రజలుగా మారారు. అత్యాచారాలు, హత్యలు, దోపిడీలు నిత్యకృత్యం అయ్యాయి. ఇవన్నీ ఎదరించిన వారిని మట్టు పెట్టారు. దాడులు, విధ్వంస రచన సాగింది. అందుకే వీటిలో పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలపైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. వరుసగా నాలుగోసారి మమతా బెనర్జీ అధికారాన్ని అందుకుంటారా? లేకుంటే మమత పాలనకు బీజేపీ చరమ గీతం పాడనుందా? అంటూ ఈ రాష్ట్ర ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. దాదాపు 50 ఏళ్ల పాటు.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రాన్ని రెండు పార్టీలే పాలించాయి. 34 సంవత్సరాలు జ్యోతిబసు నేతృత్వంలోని లెఫ్ట్ ఫ్రంట్, ఆ తర్వాత తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రాన్ని ఏలాయి. కానీ ఈ సారి పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ పాగా వేయడంతో అక్కడ కొత్త చరిత్ర లిఖితం కాబోతోంది. 2021లో జరిగిన ఎన్నికల్లో ఈ రెండు పార్టీల మధ్య తీవ్ర పోరు నడించింది. ఆ సమయంలో బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి చేతిలో మమతా బెనర్జీ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. దాదాపుగా ఐదేళ్లుగా అక్కడ బిజెపి వివిధ సమస్యలపై పోరాడుతూ వచ్చింది. అందుకు ఫలితం దక్కింది. బెంగాల్లో బిజెపి కాషాయ జెండా ఎగరేయడం ఓ చరిత్రగా చూడాలి. ఇకపోతే ఈ విజయం ఓ రకంగా మోడీ, అమిత్ షాల పట్టుదల, వ్యూహాత్మక రాజకీయాలకు నిదర్శనంగా చూడాలి. రాష్ట్రంలో గత మూడు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిన టీఎంసీ నాలుగోసారి విజయంపై

ధీమాగా ఉన్నప్పటికీ ప్రజలు ఛీకొట్టారు. మరోవైపు బెంగాల్‌లో పాగా వేయాలని శక్తియుక్తులన్నీ ధారపోసిన బీజేపీ కూడా తనదే విజయం అనిచాటుకుంది. ప్రధాని మోడీ, అమిత్ షాలు ఇక విజయోత్సవాల్లో పాల్గొనడానికి వస్తామని చెప్పారు. ఎగ్జిట్‌పోల్స్‌లో ఎక్కువశాతం మాత్రం బీజేపీకే అనుకూలంగా వచ్చాయి. అయితే, తాము 200 పైచిలుకు స్థానాల్లో గెలవబోతున్నామని సీఎం మమత ప్రకటించారు. కానీ ఓటర్లు బిజెపికే పట్టం కట్టారు. ఇక కేరళ విషయానికి వస్తే ఎన్నికల అయిపోగానే ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ తన పేరు వెనుక సీఎం అనే పదాన్ని తొలగించు కున్నారు.. వృద్ధాప్యంతో పాటు పలు అవినీతి, కుంభకోణాల కారణంగా అనేక విమర్శలు ఎదుర్కొన్నారు. కేరళలో ఎల్‌డిఎఫ్ లేదా యూడిఎఫ్ అధికారం చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత పదేళ్లుగా సినరయ్ విజయ్ పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. ప్రజలు మార్పు కోరుకోవడంతో యూడిఎఫ్‌కు మళ్లీ అధికారం దక్కడం ఖాయమయ్యింది. ఇక తమిళనాడు లో ఓట్ల లెక్కింపునకు ఒకరోజు ముందే రిసార్టు రాజకీయాలు మొదలయ్యాయి. ఈసారి రాష్ట్రంలో హంగ్ వస్తుందని.. తానే కింగ్ మేకర్ అవుతానన్న ధీమాతో ఉన్న టీవీకే అధ్యక్షుడు దళపతి విజయ్, తన ఎమ్మెల్యేలందరిని రిసార్టుకు తరలించే ఏర్పాట్లు చేసుకున్నారు. అనూహ్యంగా ఆయనే కింగ్ అయ్యారు. అయితే పూర్తి మెజార్టీకి దూరంలో ఉన్నారు. దీంతో ఇతర పార్టీలతో జట్టుకట్టక తప్పనిపరిస్థితి ఏర్పడింది. ఈక్రమంలో అన్న డిఎంకె కూడా రెండోస్థానంతో సత్తా చాటింది. ఎప్పుడూ ద్విముఖ పోరు జరిగే తమిళనాడులో ఈసారి త్రిముఖ పోరు సాగింది. దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాలను డీఎంకే లేదా అన్నాడీఎంకే పార్టీలే శాసిస్తుండగా.. వీటి మధ్యలోకి ఈసారి'తమిళ వెట్రి కళగం' (టీవీకే) పార్టీతో సినీనటుడు విజయ్ ప్రవేశించారు. సీఎం స్టాలిన్ నేతృత్వంలోని అధికార డీఎంకేదే ఈసారి కూడా అధికారమని మెజారిటీ ఎగ్జిట్‌పోల్ సర్వేలు ప్రకటించాయి. 'యాక్సిస్ మై ఇండియా' మాత్రం విజయ్ పార్టీ ఏకంగా 120 వరకు సీట్లు గెలుస్తుందని అంచనా వేసింది. విజయ్ పార్టీ గెలవడంతో ఇప్పుడు తమిళనాడు లో సరికొత్త రాజకీయ శకం మొదలైనట్లే. మొత్తంగా ఫలితాలు బిజెపిలో ఆశావహ దృక్పథాన్ని నిలిపాయి. మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా కొంత తోడ్పడిందనే చెప్పాలి.

# పకడ్బందీగా ఓట్ల లెక్కింపు

- భారీగా బందోబస్తు ఏర్పాటు
- బెంగాల్ కౌంటింగ్‌పై ప్రత్యేక దృష్టి

న్యూఢిల్లీ,మే4 దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు సోమవారం ఉదయం పకడ్బందీగా చేపట్టారు. భారీ బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపు సాగింది. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా భద్రత ఏర్పాటు చేశారు. బెంగాల్లో మరిన్ని బలగాలను మొహరించారు. టీఎంసీ, బీజేపీ మధ్య నువ్వా -నేనా అన్నట్లుగా పోటీ ఉన్న బెంగాల్‌లో ఓట్ల లెక్కింపు వేళ..ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సీఎం మమతాబెనర్జీ సిద్ధమయ్యారు. ఆదివారమే తన పార్టీ కౌంటింగ్ ఏజెంట్లకు ఆ మేరకు దిశా నిర్దేశంచేశారు. బెంగాల్, అస్సాం, తమిళనాడు, కేరళతో పాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీలకు గత నెలలో జరిగిన ఎన్నికల ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. ఆయా రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు కోసం కేంద్ర ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఉదయం 8 గంటలకు పోస్టల్ బాలెట్లతో ఓట్ల లెక్కింపు ప్రారంభమయ్యింది. ఎగ్జిట్‌పోల్ సర్వేలు భిన్న ఫలితాలను అంచనా వేయటంతో పోటీచేసిన రాజకీయ పార్టీల్లో ఫలితాలపై నరాలు తెగే ఉత్కంఠ నెలకొంది. కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి

అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఈసీ చర్యలు తీసుకుంది. కౌంటింగ్ కేంద్రాల్లోకి అనధికార వ్యక్తులు ప్రవేశించకుండా అడ్డుకోవడానికి తొలిసారి క్యూఆర్ కోడ్ ఆధారిత ఫొటో గుర్తింపు కార్డులను ప్రవేశపెట్టింది. తాజా ఎన్నికల్లో అందరి దృష్టి పశ్చిమ బెంగాల్‌పైనే నిలిచింది. ఇక్కడ 294 అసెంబ్లీ స్థానాలుండగా, నేడు 293 స్థానాల ఫలితాలను ప్రకటించనున్నారు. ఫాల్టా నియోజకవర్గంలో పోలింగ్‌ను ఈసీ రద్దుచేసింది. ఇక్కడ ఈ నెల 21న పోలింగ్ జరగనుంది. ఆమె పోటీ చేసిన భవానీపూర్ నియోజకవర్గం ఫలితంపైఇప్పుడు అందరి దృష్టి ఉంది. ఇక్కడ ఆమెకు ప్రత్యర్థిగా బీజేపీ సీనియర్ నేత సువేందు అధికారి నిలబడ్డారు. 2021 ఎన్నికల్లో నందిగ్రామ్‌లో ఆయన మమతను ఓడించారు. బెంగాల్‌లో గత నెల 23, 29 తేదీల్లో రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. దేశ చరిత్రలోనే అత్యధికంగా 92.47శాతం ఓటింగ్ నమోదైంది. రాష్ట్రంలో ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుండటంతో ఓట్ల లెక్కింపు కోసం దాదాపు 2.5 లక్షల మంది కేంద్ర బలగాలను నియమించారు. కేరళలో పోలింగ్‌కు ముందే కీలక పరిణామం చోటుచేసుకుంది. వామపక్ష కూటమి ఎల్డీఎఫ్‌ను వరుసగా రెండుసార్లు గెలిపించి చరిత్ర సృష్టించినసీఎం పినరయ్ విజయన్.. తనకు తానుగా సీఎం పేరును వదిలేసుకొని సంచలనం సృష్టించారు. తన సోషల్‌మీడియా ఖాతాలో ఆదివారం ఆయన కేరళ ముఖ్యమంత్రి అనే పదాన్ని తొలగించి సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు అనే పదాలను చేర్చారు. 140 అసెంబ్లీ స్థానాలున్న కేరళలో ఏప్రిల్ 9న ఒకే విడతలో పోలింగ్ జరిగింది. ఈసారి ఇక్కడ కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి గెలుపు ఖాయమని ఎక్కువ శాతం ఎగ్జిట్‌పోల్ సర్వేలు ప్రకటించాయి. అస్సాంలో అధికారాన్ని నిలబెట్టుకోవటంపై బీజేపీ ధీమాగా ఉంది. ఎగ్జిట్‌పోల్ సర్వేలు కూడా మళ్లీ బీజేపీదే అధికారమని ప్రకటించాయి. ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా గెలుపుపై ధీమా వ్యక్తంచేస్తోంది. 126 అసెంబ్లీ స్థానాలున్న ఈ రాష్ట్రంలో ఏప్రిల్ 9న పోలింగ్ జరిగింది.

THARANGALU DAILY NEWS
మంగళవారం, 05 మే , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## భౌతికకాయానికి నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్, ఎస్. కె. ఫతే మహమ్మద్



**ఇల్లందు ప్రతినిధి మే 4, ( తరంగాలు):**
కామేపల్లి మండలం నవతెలంగాణ రిపోర్టర్ గోపి మామగారైన రామకృష్ణాపురం కు చెందిన జర్పుల ఖీమ్యా నాయక్ సోమవారం నాడు వృద్ధాప్య అనారోగ్య కారణాలతో మరణించారు. కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎస్.కె ఫతే, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, తోటకూరి శివయ్య, గుజ్జర్లపూడి రాంబాబు, ధనియాకుల హనుమంతరావు ఖీమ్యా నాయక్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఇంటి యజమాని కోల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు దుగ్గి కృష్ణ, బాదావత్ శ్రీను,కృష్ణమూర్తి అజ్మీర పాప్యానాయక్, సాధనాల కోటయ్య, సర్వయ్య, అజ్మీర మంగీలాల్, కొర్ర వినోద్ కుమార్, భూక్య సురేష్, అజ్మీర పెద్దమంగీలాల్,స్థానిక మండల విలేకరులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## 22వ వార్డులో డ్రైనేజ్ సమస్యకు పరిష్కారం

- నూతన నిర్మాణ పనులు ప్రారంభం



**ఇల్లందు ప్రతినిధి మే 4, ( తరంగాలు) :**
ఇల్లందు పట్టణంలోని 22వ వార్డులో కోర్ట్ ఏరియా మార్గదర్శిని పాఠశాల ఎదురు నుండి మాజీ కౌన్సిలర్ ఆకుల అంజలి ఇంటి వరకు ఉన్న పాత, చిన్న డ్రైనేజీ వల్ల కొన్ని సంవత్సరాలుగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సమస్యను కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల సమస్యను వెంటనే గుర్తించిన ఆయన ప్రత్యేక నిధుల ద్వారా రూ.2.20 లక్షల వ్యయంతో 130 మీటర్ల పొడవున నూతన డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్రకు వార్డు సమస్యలను తెలియజేయగానే స్పందించి పనులకు సహకరించినందుకు స్థానిక ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. డ్రైనేజ్ నిర్మాణం పూర్తయిన తర్వాత నీటి నిల్వలు, దుర్వాసన సమస్యలు పూర్తిగా తొలగి ప్రజలకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. స్థానికులు ఈ చర్యపై సంతోషం వ్యక్తం చేస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ.ఈ. నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ప్రవీణ్, నరసింహారావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఎవ్వరూ నిరాశ చెందవద్దు..

- కూసుమంచి తహసీల్దార్ డి సైదులు



**పాలేరు ఆర్సీ, మే 4 (తరంగాలు) :**
గత రాత్రి కురిసిన అకాల వర్షాల దృష్ట్యా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కూసుమంచి తహసీల్దార్ సైదులు, మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ట్రాక్టర్ల ద్వారా కాటా వేసిన మొక్కజొన్నను చేగొమ్మ గోడౌన్ కు తరలించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని తెలియజేశారు. కావున రైతులు ఎవరు అధైర్య పడొద్దని సూచించారు. ట్రాక్టర్ల ద్వారా రవాణాను అనుమతించినందున త్వరితగతిన కొనుగోలు జరుగుతుందని ట్రాక్టర్లు అందుబాటులో ఉన్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం చేగొమ్మ లోని గోదాము నందు దిగుమతికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జానీబాబా, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాము, రైతులు పాల్గొన్నారు.

# కోమరారం కొనుగోలు కేంద్రం వద్ద తడిచిన మొక్కజొన్నలను కొనే బాధ్యత ప్రభుత్వానిదే





- భారతీయ జనతా పార్టీ మండల కార్యదర్శి బానోత్ రమేష్

**ఇల్లందు ప్రతినిధి4,( తరంగాలు):**
ఇల్లందు మండలం కొమరారం కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన మొక్కజొన్న ను కాట పెట్టకుండా నెల రోజులుగా ఉండటంపై బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.అకాల వర్షాలతో ఒకవైపు రైతులు ఆందోళన చెందుతుంటే, కొనుగోలు కేంద్రాల్లో రైతులు తెచ్చిన మక్కజొన్న పంట ను సరఫరా చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ రైతుల ఉసురు పోసుకుంటుందని అన్నారు. రైతు పండించిన పంటను దళారీలకు అమ్మేలా చేస్తూ మోసగిస్తున్నారని అన్నారు. కొమరారం లో ఉన్నటువంటి మొక్కజొన్నని లారీలతో తరలించి రైతులకు ఇబ్బది లేదకుండా చూడాలని తెలిపారు. మార్కెట్ నుంచి మొక్కజొన్న పంటను తీసుకోపోనికుండా రైతులు దళారీ వ్యవస్థలోనికి పోడానికి, ఆశచుపిస్తున్న మార్కెట్ యార్డ్ చెర్మన్ కి ఇది తగునా అంటూ ప్రశ్నించారు. రైతులు ఇంకో సారి ప్రభుత్వనికి కాకుండా దళారులకి అమ్మడానికి మొగ్గుచూపే విధంగా చేస్తున్నారని ఆగ్రహించారు. మీ స్వలాభం కోసం కొమరారం లో మార్కెట్ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులను మభ్యపెట్టడతూ మాయ చేస్తూ మోసగిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే ఇట్టి విషయంపై స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

# అందనిద్రాక్షగా పశువైద్యం..?

- సిబ్బంది తీరుతో రైతుల ఇక్కట్లు
- కూసుమంచి మండలంలో ఎవరికి వారే బాస్
- మండలవైద్యాధికారి మాటకు విలువెక్కడ...?
- మూగరోదనలో పశుపక్ష్యాదులు..
- సిబ్బంది అందుబాటులో లేక నానా యాతన..
- వైద్యం చేసి డబ్బులు వసూల్ చేస్తున్నట్లు గుసగుసలు..
- విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం..
- మండలవైద్యాధికారి వివరణ..

**పాలేరు ఆర్సీ, మే 4 (తరంగాలు) :**
దేశానికి రైతు వెన్నుముక. ఆ రైతుకు వెన్నుదన్ను పశు సంపద. నేడు ఆ దన్ను విరిగి, వెన్ను విరిగినట్లుగా రైతుల పరిస్థితి దీనంగా మారుతోంది. కంటికి రెప్పలా, ఇంట్లో సభ్యుల మాదిరి కాపాడుకుంటున్న పశుసంపదకు ఆపదొస్తే ఆదుకునే వారు లేక కర్షకులు అతలాకుతలమవుతున్నారు. పశువులకు కనీసం తినేందుకు మేత కరువై, రోగమొస్తే మందులు లేక, అత్యవసరమైతే ఆస్పత్రిలో వైద్యుడు లేక ఆ మూగ జీవాలు రోదిస్తున్న తీరు చూసి రైతు కంటతడి ఆరడంలేదు. మండలవ్యాప్తంగా పశువైద్యశాలలు అలంకార ప్రాయంగా మారాయన్న విమర్శలున్నాయి. ఉన్న సిబ్బంది కూడా వారి ఇష్టారాజ్యంగా విధులకు హాజరుకావడం, ఇష్టం వచ్చినప్పుడు ఇంటికి వెళ్లడంతో మండలంలోని ఈశ్వరమాధారం, పాలేరు, జక్కేపల్లి సబ్ సెంటర్లు రైతులు ఇబ్బంది పడుతూ కూసుమంచి కేంద్రానికి రావాల్సి వస్తుండడం బాధాకరం.

### సిబ్బందిపై అనేక ఆరోపణలు..?

మూగ జీవాలకు చికిత్స చేయడానికి ఉన్న ఆస్పత్రులే తక్కువ. ఆ కొద్దిపాటి ఆస్పత్రుల్లోనూ సిబ్బంది కొరత. మండలకేంద్రాల్లోని పశువైద్యశాల, గ్రామాల్లోని గ్రామీణ పశువైద్యశాలలకు (సబ్‌సెంటర్లకు) ఉన్న సిబ్బంది కూడా తమతమ వ్యక్తిగత విషయాలపై వెళ్లడంతో పశువులు అనారోగ్యం పాలైతే రైతులు అరిగోసపడుతున్నారు. ఇంకా కొన్నిసందర్భాలలో ప్రభుత్వ సిబ్బంది గ్రామాలలో పశువులకు వైద్యం చేసి డబ్బులు వసూల్ చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి..

### కూసుమంచి మండల కేంద్రంలో..

కూసుమంచి మండలకేంద్రంలో పశువైద్యశాల ఉంది. ఇక్కడ డాక్టర్, ఒక అసిస్టెంట్, అటెండర్ ఉండాలి. అసిస్టెంట్ ఇటీవల కాలంలో మరణించగా డాక్టర్, అటెండర్ మాత్రమే విధులలో ఉంటున్నారు. మండలంలోని గ్రామాల్లో మూగ జీవాలు నడవలేని పరిస్థితి ఉన్నా, చూడి పశువులు ఈనడం కష్టమైనా సబ్ సెంటర్లలో సిబ్బంది అందుబాటులో ఉండకపోవడంతో చికిత్స చేయడానికి మండల వైద్యాధికారి వెళ్లాల్సి రావడం, అ సమయంలో మండలకేంద్రానికి వైద్యం కోసం వచ్చేవారికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

### సబ్ సెంటర్ల సిబ్బందే సమస్యా..?

సబ్ సెంటర్లలో సిబ్బంది కూడా కొరతే ఉన్నా టీకాల సమయంలో, అత్యవసరం అయి సెలవుపెడితే మిగతావారు ఇన్ చార్జ్ గా వెళ్లి రైతులకు ఇబ్బంది లేకుండా చేయాల్సి ఉంటుంది. కానీ అలాంటిదేమీ లేకుండా తమ ఇష్టారాజ్యంగా సెలవు పెట్టి సబ్ సెంటర్లు తాళాలతో దర్శనమివ్వడంతో రైతులు నానా ఇబ్బంది పడుతున్నారు.





ఉన్న సబ్ సెంటర్లు పాలేరు, ఈశ్వరమాధారం, జక్కేపల్లి, గట్టుసింగారంలలో ఎవరు సెలవులో ఉన్నా, వారి స్థానంలో మిగతా సెంటర్ల సిబ్బంది కనీసం ఒక పూట ఇన్ చార్జ్ గా వెళ్లాల్సి ఉంది...కానీ ఇక్కడ పనిచేసే సిబ్బంది మాత్రం సెలవు పెడితే..కార్యాలయం మూత పడినట్లే..

### ఎన్నిసార్లు చెప్పినా వినడంలేదు..

వైద్యాధికారి నీలకాంత్ వివరణ ఇదే విషయంపై మండలవైద్యాధికారి నీలకాంత్ ను వివరణ కోరగా సిబ్బంది కొరత ఉన్నమాట వాస్తవం. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఉన్నసిబ్బందిలో ఎవరైనా సెలవు పెడితే.. మిగతా సిబ్బందికి సెలవు పెట్టిన కేంద్రానికి బాద్యత తీసుకోమని చెబుతూనే ఉన్నాను. కానీ వారు పట్టించుకోవడంలేదు. రైతులకు ఇబ్బంది కలిగేలా ఎవరు ప్రవర్తించినా తాను వాస్తవ పరిస్థితి ఉన్నతాధికారులకు విన్నవించడమేనని సమాధానం చెప్పారు.

# ఘనంగా బిజెపి విజయోత్సవ వేడుకలు



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, మే. 04, తరంగాలు:**
కేసముద్రం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా బిజెపిపార్టీ కేసముద్రం మున్సిపల్ కన్వీనర్ బోగోజు నాగేశ్వరా చారి ఆధ్వర్యంలో స్థానిక బ్రహ్మంగారి గుడి సెంటర్లో సోమవారం పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గుజరాత్ నుండి అస్సాం వరకు బిజెపి జైత్రయాత్ర కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం విడుదలైన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బిజెపి బెంగాల్, అసోం , పుదుచ్చేరి మూడు రాష్ట్రాల్లో సాధించిన విజయం రాబోయే రోజుల్లో దేశమంతటా పార్టీ విస్తరించడానికి నిదర్శనం అని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలనను దేశ ప్రజలంతా బలపరుస్తున్నారని అందుకే అందరి చూపు బిజెపి వైపు ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాల పాలన వేపల్యంతో రిస్కు చెందిన తెలంగాణ ప్రజలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ఎన్నికల మాదిరిగానే బిజెపికి పట్టం కడతారని ఆశించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి భువనగిరి ఉపేందర్, మండల ఉపాధ్యక్షురాలు నాగన బోయిన చంద్రకళ, వెలిశాల సవీన్, బచ్చు లక్ష్మినారాయణ, బానోత్ సంపత్, మంగిశెట్టి నాగయ్య, బొద్దుల సురేందర్, శ్రీకాంత్ తవిడిశెట్టి రవీందర్ ఓలం వీరభద్రరావు బానోత్ రాము తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలకు అనుగుణంగా పంటలు వేసుకోవాలి

• మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి



**పాలేరు ఆర్సీ, మే4 (తరంగాలు) :** భూసార పరీక్షలకు అనుగుణంగా, భూమి స్వరూపాన్ని తెలుసుకుని అందుకు తగిన విధమైన పంటలే రైతులు వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి రైతులకు సూచించారు. కూసుమంచి మండలంలోని ఎనిమిది క్లస్టర్లలోని 8 రైతు వేదికలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవం సోమవారం ప్రారంభించడం జరిగింది. కూసుమంచి రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నేల పరిరక్షణ, మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్ష ప్రాముఖ్యత , సమతుల ఎరువుల యాజమాన్యం, పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల కలిగే అనర్థాలు, విత్తనాలు కొనుగోలులో జాగ్రత్తలు, బిటి 3 పత్తి విత్తనాల వల్ల కలిగే అనర్థాలు , పచ్చి రొట్ట ఎరువుల ప్రాముఖ్యత, మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి సర్పంచ్ కృష్ణవేణి మాట్లాడుతూ రైతులందరూ వ్యవసాయశాఖ సూచనలు పాటించాలని , ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. టెక్నికల్ ఏవో అరుణ వేసవి లోతు దుక్కుల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం మట్టి పరీక్ష కొరకు నమూనాల సేకరణ విధానాన్ని చూపించారు. నేలను పరిరక్షించుకుంటామని, సాయి రైతులకు అవగాహన కల్పిస్తామని రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి రామారావు ,ఉప సర్పంచ్ చెన్ను వెంకట రమణ, వ్యవసాయ విస్తరణ అధికారులు జానీ, సాయిరాం, సౌమ్య , నవీన్ , రవి కుమార్ , ప్రియాంక,రవీందర్ మరియు ఆయా గ్రామాల సర్పంచులు ,రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆర్థిక సహాయం



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, మే. 04, తరంగాలు:** కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామ రైతు బత్యేం సమ్మయ్యకు చెందిన మూడు పశువులు ఆదివారం పిడుగుపాటుతో మృతి చెందటంతో సోమవారం మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ పరామర్శించి రూ. 5000 రూపాయలు అందజేశారు. అదేవిదంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం దగ్గరకు వెళ్లి కాంటాలు కాకపోవడం గురించి, బస్తాలు లేకపోవడం గురించి, లారీలు రాకపోవడం గురించి సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా నాయకులు రావుల రవిచంద్ర రెడ్డి, గ్రామ సర్పంచ్ కందుకూరు ఉప్పలయ్య, ఉప సర్పంచ్ బండారు యాకన్న, దేవేంద్ర, మాజీ సర్పంచ్ పోతకం సుధాకర్, బండి శ్రీనివాస్ , వాలేరు దశరథం, గొట్టిపర్తి వెంకన్న , వల్లాల కొమురయ్య రైతులు పాల్గొన్నారు.

## తమిళనాడులో విజయం దిశగా టీవీకే - విజయ్ తలపతికి తెలంగాణ నుంచి శుభాకాంక్షలు



**హైదరాబాద్ సిటీ తరంగాలు న్యూస్ మే 4** తమిళనాడు రాజకీయాల్లో టీవీకే పార్టీ ముందంజలో నిలిచి అత్యధిక సీట్లు సాధించి ముందు వరసలో సాగుతుండగా, ఆ పార్టీ అధినేత విజయ్ తలపతికి తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ తరఫున శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం అభినందనలు తెలియజేశారు. ఫులే, అంబేద్కర్, పెరియార్ ఆశయాలను అనుసరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్న నాయకుడిగా విజయ్ తలపతి ఎదిగారని ఆయన పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం లక్ష్యంగా తీసుకుని ముందుకు సాగుతున్న టీవీకే పార్టీ తమిళనాడులో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుందని అన్నారు. విజయ్ తలపతి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో తమిళనాడు మరింత ప్రగతి సాధించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా రైతు వారోత్సవాలు



**జఫర్గడ్ ప్రతినిధి,మే 4, (తరంగాలు):** రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ సమగ్రాభివృద్ధి, రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, శాస్త్రీయ సాగు విధానాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా నిర్వహిస్తున్న "రైతు వారోత్సవాలు-2026" కార్యక్రమాన్ని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు జఫర్ఘడ్ మండలంలో 04-05-2026 నుండి 09-05-2026 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీ కే . నర్సింగరావు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, సహకార, నీటిపారుదల మరియు ఇతర అనుబంధ శాఖల సమన్వయంతో రైతులకు ప్రత్యక్ష అవగాహన, శిక్షణ, క్షేత్ర ప్రదర్శనలు, సమస్యల పరిష్కార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సోమవారం భూసార ఆరోగ్యం - సుస్థిర వ్యవసాయానికి పునాది మొదటి రోజు భూసార పరిరక్షణ, నేల ఆరోగ్య నిర్వహణ, భూసార పరీక్షల ప్రాముఖ్యత, నేల నమూనాల సేకరణ, సేంద్రియ మరియు సమతుల్య ఎరువుల వినియోగం, ఖరీఫ్ సీజన్‌కు అనుకూలమైన విత్తనాల ఎంపిక, నర్సరీ నిర్వహణ, పంటల ప్రణాళికపై రైతులకు అవగాహన కల్పించబడుతుంది. మంగళవారం ఉద్యాన పంటలు - అధిక ఆదాయానికి మార్గంరెండవ రోజు ఉద్యానవన పంటల అభివృద్ధి, పండ్ల తోటలు, కూరగాయల సాగు, ఆయిల్ పామ్, పూల సాగు, ప్రత్యామ్నాయ పంటలు, డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్, షేడ్‌నెట్, పాలీహౌస్ వంటి ఆధునిక సాగు విధానాలపై రైతులకు అవగాహనతో పాటు ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించబడతాయి.

బుధవారం రైతు ఆర్థిక సాధికారత మూడవ రోజు పంట రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు, పంట బీమా, సబ్సిడీ పథకాలు, సహకార సంఘాల సేవలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, మార్కెటింగ్ అవకాశాలు, బ్యాంకింగ్ సేవలపై రైతులకు పూర్తి వివరాలు అందించి సందేహ నివృత్తి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. గురువారం ఆధునిక వ్యవసాయం యాంత్రీకరణ మరియు డ్రోన్ సాంకేతికతనాలుగవ రోజు వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్లు, పవర్ వీడర్లు, సీడ్ డ్రిల్స్, స్ప్రేయర్లు, డ్రోన్ ఆధారిత ఎరువుల మరియు పురుగుమందుల పిచికారీ, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే ఆధునిక సాంకేతిక పద్ధతులపై రైతులకు శిక్షణ మరియు ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించబడతాయి. శుక్రవారం అనుబంధ రంగాలు అదనపు ఆదాయం ఐదవ రోజు పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం, మత్స్య పెంపకం, తేనెటీగల పెంపకం, గ్రామీణ యువత మరియు మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. శనివారం నీటిపారుదల మరియు పరిశుభ్రత దినోత్సవంరైతు వారోత్సవాల ముగింపు రోజున నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నీటి వనరుల పరిరక్షణ, సాగునీటి సమర్థ వినియోగం మరియు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ సందర్భంగా రైతులకు నీటి సమతుల్య వినియోగం, పంటల అవసరాలకు అనుగుణంగా నీటిని పొదుపుగా వినియోగించే పద్ధతులు, సూక్ష్మ నీటిపారుదల విధానాలు, చెరువులు- కాలువల ద్వారా సాగునీటి నిర్వహణపై సమగ్ర అవగాహన కల్పించబడుతుంది. అలాగే గ్రామాల్లోని చెరువులు, కుంటలు, కాలువల్లో నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించే కంప చెట్లు, గుర్రపు డెక్క మరియు ఇతర కలుపు మొక్కల తొలగింపు కార్యక్రమాలు శ్రమదానం ద్వారా చేపట్టి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించే చర్యలు తీసుకోబడతాయి. అదేవిధంగా మండల స్థాయి శాఖ కార్యాలయాలు, రైతు వేదికలు, ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి స్వచ్ఛమైన పని వాతావరణం కల్పించడంతో పాటు ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించబడుతుంది. మండలంలోని రైతులు, మహిళా రైతులు, యువ రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని రైతు వారోత్సవాలను విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి కే. నర్సింగ రావు కోరారు. ఈ కార్యక్రమంలో జఫర్గడ్ సర్పంచ్ కుల్లా మోహన్ రావు తిమ్మాపూర్ సర్పంచ్ పులి సమ్మయ్య తిమ్మాపూర్ ఉపసర్పంచ్ పెండ్లి యాదగిరి, జాఫర్గడ్ ఎంపీడీవో సుమన్, మండల వ్యవసాయ అధికారి కే నర్సింగరావు హాజరు కావడం జరిగింది.

# రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం బహిర్గతం



**జఫర్గడ్ ప్రతినిధి,మే 4, ( తరంగాలు):** జిల్లా లో రైతుల పరిస్థితి రోజు రోజుకీ దారుణంగా మారుతోందని, కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సదుపాయాలు కూడా లేకపోవడం అత్యంత బాధాకరమని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మరిచిపోయి రైతులను కష్టాల్లోకి నెట్టిందని తీవ్రంగా విమర్శించారు. వెంటనే గన్ని బ్యాగులు, లారీలను సమృద్ధిగా అందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ, లేదంటే రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. జఫర్గడ్-వర్ధన్నపేట ప్రధాన రహదారిపై తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు బైఠాయించి భారీ ఆందోళన చేపట్టారు. వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్ర నష్టాల పాలవుతున్నారని నాయకులు మండిపడ్డారు. సుమారు 300 మంది రైతులు తమ పంటలను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినా, ఇప్పటివరకు గన్ని బ్యాగులు తూతూ మంత్రంగా మాత్రమే అందిస్తున్నారని ఆరోపించారు. కొనుగోలు ప్రక్రియ పూర్తిగా స్తంభించిపోయి రైతులు రోడ్లపై పడాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని తెలిపారు. హామీలు మాత్రమే... అమలు ఎక్కడ? ఎన్నికల సమయంలో రైతులకు మద్దతుగా నిలుస్తామని, పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను పూర్తిగా మరిచిపోయిందని విమర్శించారు. నేలమీద పరిస్థితులు దారుణంగా ఉన్నప్పటికీ, పాలకులు మాత్రం కేవలం ప్రకటనలకే పరిమితమయ్యారని అన్నారు. వర్షాలు వస్తే ఎవరు బాధ్యత వహిస్తారు?ప్రస్తుతం వాతావరణ మార్పుల కారణంగా ఎప్పుడైనా వర్షాలు కురిసే అవకాశం ఉంది. గన్ని బ్యాగులు లేక, లారీల కొరతతో ధాన్యం బయటే ఉండిపోవడంతో రైతులు నష్టపోయే ప్రమాదం తీవ్రంగా ఉందని హెచ్చరించారు. ఈ నష్టాలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే ఉగ్ర పోరాటంవరి, మొక్కజొన్న కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి సరిపడ గన్ని బ్యాగులు అత్యవసరంగా సరఫరా చేయాలి లారీల కొరతను నివారించి వెంటనే లిఫ్టింగ్ చేపట్టాలి. ఈ డిమాండ్లు వెంటనే నెరవేర్చకపోతే జిల్లా వ్యాప్తంగా రహదారుల దిగ్బంధం, కలెక్టర్ కార్యాలయాల ముట్టడులు, రాష్ట్ర స్థాయి ఆందోళనలు చేపడతామని రైతు సంఘం నాయకులు హెచ్చరించారు. ఆందోళనలో పాల్గొన్నవారు:

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు రాయపురం బిక్షపతి, కార్యదర్శి నక్క యాకయ్య, కడుదూరి కుమార్ స్వామి, యారా స్వామి, కడబోయిన కుమార్, చిలిమిళ్ళ రఘుపతి, ముసుగు రామ్ రెడ్డి, సింగిరెడ్డి ప్రభాకర్, బాలు, భానోత్, రుప్పుల కపూర్, కూస మైపాల్, పడాల స్వరూప, ఆకుల అశోక్, కన్నెబోయిన నాగయ్య, పొన్నాల నాగయ్యతో పాటు పెద్ద ఎత్తున రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లా ఆరోగ్య శాఖ అలర్ట్

• 100% లక్ష్య సాధనకు కఠిన ఆదేశాలు, వేసవిలో ప్రత్యేక చర్యలు
• జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ మే 4** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం - 100% లక్ష్య సాధనకు చర్యలు వేగవంతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం (04-05-2026) జిల్లా కార్యాలయం ఐడీఓసీలో మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారామ్ రాథోడ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్ష చేపట్టారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీలు, చలివేంద్రాలు మరియు జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో వాటిని తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వడదెబ్బ కేసుల వివరాలను నిరంతరం జిల్లాకు నివేదించాలని సూచించారు. జిల్లాలో గర్భిణీ స్త్రీల నమోదు 100% పూర్తి చేయాలని, వ్యాధి నిరోధక టీకాలు కూడా పూర్తి స్థాయిలో అమలు చేయాలని తెలిపారు. అలాగే బీపీ, షుగర్, థైరాయిడ్, క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధుల గుర్తింపుకు గ్రామస్థాయిలో స్క్రీనింగ్ కార్యక్రమాలను శాతం 100 పూర్తి చేయాలని, వాటి నివేదికలను సమయానికి సమర్పించాలని ఆదేశించారు. మలేరియా కేసులు పెరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. టిబి కేసులను గ్రామస్థాయిలో గుర్తించి, అవసరమైన పరీక్షలు చేసి, చికిత్స అందించాలని తెలిపారు. ఇప్పటివరకు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో 98% లక్ష్యాన్ని సాధించామని, మిగిలిన 2% లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేసి 100% సాధించాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓలు డా. శ్రీధర్ (భద్రాచలం), డా. సాయి కళ్యాణ్ (కొత్తగూడెం)తో పాటు ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ప్రసాద్, డా. ప్రతాప్, డా. హరీష్, డా. రాకేష్, డా. రాందాస్, డా. దినేష్ మరియు ఎన్‌హెచ్ఎం సిబ్బంది పాల్గొన్నారు.

## స్టాక్ మార్కెట్లకు ఎలక్షన్ రిజల్ట్స్ బూస్ట్..

- లాభాల్లో ముగిసిన సూచీలు



**మే. 04, తరంగాలు:**
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాల్లో ముగిశాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు సూచీలపై ప్రభావం చూపాయి. పశ్చిమ బెంగాల్ లో భారతీయ జనతా పార్టీ విజయం దిశగా దూసుకెళ్తుండటం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. అయితే ఓ దశలో వెయ్యి పాయింట్ల మేర లాభపడిన సెన్సెక్స్. ఆ తర్వాత మోస్తరు లాభాలకే పరిమితం అయ్యింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 77,257.27 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 77,910.75 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 355.90 పాయింట్ల లాభంతో 77,269.40 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 121.75 పాయింట్ల లాభంతో 24,119.30 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 95.08 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, రిలయన్స్, ఎల్అండ్‌టీ, ఎటర్నల్ స్టాక్స్ రాణించాయి. భారతీ ఎయిర్‌టెల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టీసీఎస్, ఐటీసీ, ఇన్ఫోసిస్ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 113 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4545 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మొత్తానికి అసెంబ్లీ ఎన్నికల్లో అన్నిచోట్ల స్పష్టమైన మెజారిటీలు రానుండటం మార్కెట్‌లకు జోష్ నిచ్చింది. స్థిరమైన ప్రభుత్వాలు ఏర్పాటైతే మార్కెట్‌లు ఒడిదొడుకుల లోనయ్యే ప్రమాదం ఉండదు. ఏదో ఒక పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉంటే స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటవుతుంది. అప్పుడు ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపుతారు.

## వడదెబ్బకు విరుగుడు



వేసవి తాపం రోజురోజుకూ పెరుగుతున్నది. ఉదయం 9 గంటలకే ఎండ తీవ్రత మొదలై, మధ్యాహ్నానికి నిప్పుల కొలిమిని తలపిస్తున్నది. ఇలాంటి సమయంలోనే అనేకమంది వడదెబ్బకు గురవుతున్నారు. ఇది అకస్మాత్తుగా వచ్చేది కాదని, మన శరీరంపై రోజువారీగా పడే వేడి ప్రభావం ఒక స్థాయికి చేరినప్పుడు అది ప్రాణాంతకంగా మారుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే ఈ వడదెబ్బను నివారించడానికి కొన్ని సూచనలు తెలియజేస్తున్నారు.

సమయపాలన: ఎండ తీవ్రత ఎకువగా ఉండే ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదు. పనులన్నీ ఉదయాన్నే లేదా సాయంత్రం వేళల్లోనే ముగించుకోవాలి.

జీర్ణక్రియపై శ్రద్ధ: వేసవిలో ఒకేసారి భారీగా భోజనం చేయడం ప్రమాదకరం. తకువ పరిమాణంలో ఎకువ సార్లు ఆహారం తీసుకోవాలి. భారీ భోజనం చేస్తే, శరీరం దాన్ని అరిగించడానికి రక్త ప్రసరణను పొట్ట వైపు మళ్లిస్తుంది. దీనివల్ల చర్మం ద్వారా వేడి బయటికి వెళ్లే ప్రక్రియ మందగిస్తుంది.

శరీరాన్ని చల్లబరచడం: రోజూ పది నిమిషాల పాటు చన్నీటి స్నానం చేయడం లేదా మణికట్టు, మెడ ప్రాంతాల్లో తడి గుడ్డతో తుడుచుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రత తక్షణమే తగ్గుతుంది.

నీళ్లు తాగే విషయంలో జాగ్రత్త: శరీరానికి నీరు అందించడంలో మనం చేసే చిన్నచిన్న తప్పులే పెద్ద సమస్యలకు దారితీస్తాయి. దాహం వేసినప్పుడు నీళ్లు తాగడం అంటే అప్పటికే మీ శరీరం 1-2 శాతం డీహైడ్రేషన్ బారిన పడిందని అర్థం. కాబట్టి దాహం వేయకముందే నీరు తాగుతూ ఉండాలి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఉదయం లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు చాలామందికి ఉంటుంది. కానీ, ఎండలు ఎకువగా ఉన్నప్పుడు బెడ్ కాఫీకి బదులుగా 400-500 మి.లీ. నీటిని తాగాలి. అలాగే మధ్యాహ్నం కేవలం నీరు మాత్రమే కాకుండా కొబ్బరి నీళ్లు లేదా ఓఆర్ఎస్ తీసుకోవడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుంది.

### చల్లటి నీళ్లు తాగుతున్నారా?

వేసవిలో ఫ్రిజ్‌లోని చల్లటి నీళ్లు తాగడం హాయిగా అనిపించినా, అది ఆరోగ్యానికి మంచిది కాదు. అధిక చల్లదనం వల్ల రక్తనాళాలు కుంచించుకుపోయి, శరీరానికి నీరు అందే ప్రక్రియ ఆలస్యమవుతుంది. గది ఉష్ణోగ్రత వద్ద ఉండే నీరు లేదా కుండ నీళ్లు తాగడం వల్ల శరీరం త్వరగా రీహైడ్రేట్ అవుతుంది. అలాగే ఎండ తీవ్రత 38 డిగ్రీలు దాటినప్పుడు ఫ్యాన్లు కేవలం వేడి గాలినే తిప్పుతాయి, దీనివల్ల శరీరం నుంచి తేమ ఆవిరైపోతుందే తప్ప చల్లదనం లభించదు. చెమట పట్టడం ఆగిపోవడం అనేది వడదెబ్బకు అతిపెద్ద హెచ్చరిక. అలాంటి పరిస్థితి కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యుణ్ని సంప్రదించాలి. అధిక బరువు, మధుమేహం, థైరాయిడ్ సమస్యలు ఉన్నవారిలో శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ బలహీనంగా ఉంటుంది. అలాగే బీపీ మందులు వాడేవారు కూడా వేడికి త్వరగా ప్రభావితమవుతారు. వృద్ధులు, గర్భిణులు, చిన్న పిల్లలు, ఎండలో పని చేసే కూలీలు వేసవిలో అత్యంత అప్రమత్తంగా ఉండాలి.

# రైతు వారోత్సవాలలో రైతులకు అవగాహన సదస్సు



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే. 04, తరంగాలు:**
కేసముద్రం మండలం కేసముద్రం రైతువేదికలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా 4వ తారీఖు నుండి 9వ తారీకు వరకు జరిగే రైతు వారోత్సవాలలో భాగంగా రైతు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కేసముద్రం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి రాజేందర్ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయ విధానం,దాని ప్రాముఖ్యత,జీవన ఎరువులు ట్రైకోడర్మ, సూడొమోనాస్ ప్రాముఖ్యత, వాడే విధానం, తొలకరి వానలు పడగానే పచ్చిరొట్ట ఎరువులు జీలుగాలు, జనుము, పెసర వంటివి వేసి పూతదశలో దున్నుకున్నట్లయితే నేల సేంద్రయ పదార్థం పెరుగుతుందని అన్నారు. వరి, మొక్కజొన్న, పత్తి కొయ్యకాలు పంట వ్యర్థాలు కాల్చకుండా రోటావేటర్ తో దున్నుకున్నట్లయితే సేంద్రియ కార్బనం పెరుగుతుంది అని తెలిపారు. అధిక రసాయన ఎరువులు, అధిక రసాయన మందుల తగ్గియ్యడం ద్వారా భూసార పరిరక్షణ సాధ్యం అవుతుంది అని మట్టి పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపట్టినట్లయితే ఎరువుల సమతుల్యత దెబ్బతినకుండా పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి అని అన్నారు. నానో యూరియా నానో డిఏపి ల ప్రాముఖ్యత, రాబోయే వానాకాలం వరి విత్తన రకాల ఎంపిక మొదలగు అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం అయినదన్నారు. అలాగే ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచుకోవాలని మంచి దిగుబడి పొంది ఆదాయం పెంచుకోవాలని ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గుచూపులని కోరారు ఈ కార్యక్రమంలో సాయిల్ వాలంటీర్లు రైతు నాయకులు ఊకంటి యాకుబ్ రెడ్డి మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులను పంట కొనుగోలు కష్టాల నుండి కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే: మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే. 04, తరంగాలు:**
సోమవారం మున్సిపాలిటీ పరిధిలో గల కేసముద్రం విలేజ్ గ్రామ వరి,మక్కల వ్యవసాయ కొనుగోలు కేంద్రంను మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ రైతులను సందర్శించి వారు పడుతున్న కష్టాలను, బాధలను, పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వ్యవసాయ మంత్రికి విజ్ఞప్తి చేస్తూ ఈ రైతులను ఈ కష్టాల నుండి బయట పడేయాలంటే త్వరగా వీరు పండించిన పంటలను కొనుగోలు చేసి వీరి బాధలను తీర్చాలని విజ్ఞప్తి చేసినారు. ప్రభుత్వం పెట్టిన వ్యవసాయ మార్కెట్లో రైతులు పండించిన పంటలు అమ్ముకోవాల్నా వద్దా అని అన్నారు వ్యవసాయ మార్కెట్ కార్యాలయానికి తాళాలు వేసి రైతులు బయట అమ్ముకోండి అని మార్కెట్ సిబ్బంది చెబుతున్నారు. ఇది ఎంతవరకు సబబు మార్కెట్లో కొనుగోళ్లు బందు చేస్తే రైతులే ఎక్కడికి వెళ్లి అమ్ముకోవాల్నో చెప్పాలి ప్రభుత్వ అధికారులు,పాలకవర్గం ఇదే అదునుగా బయట వ్యాపారస్తులు ఒక ట్రాక్టర్ వరి ధాన్యానికి 30 కేజీల తరుగు తీస్తున్నారు బస్తాలు రైతులతో కొనిపిస్తున్నారు. దానికైనా విలువ రూపాయలు 1% కట్ చేసుకుని పది రోజుల్లో చెల్లిస్తున్నారు ఇట్లాంటి దోపిడీ జరుగుతున్న కూడా పాలకవర్గాలు చూస్తూ నిస్తేజంగా యుండి పోతున్నారు రైతులు ఏడుస్తున్నారు రైతుల గోడు పట్టించుకునే నాధుడే లేదు రైతుకు ఇబ్బంది పెడితే ఎవరు కూడా బాగుపడరు ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు కన్నీరు పెట్టిన రాజ్యం ఎప్పటికీ బాగుపడదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేసారు. త్వరగా రైతాంగానికి వారు పండించిన పంటలను కొనుగోలు చేసి వారి బాధల్ని దూరం చేయాలని కోరారు. ఒకవేళ మీరు తాశ్చర్యం చేస్తే మా తరపునుండి పోరాటం చేస్తాం రైతులకు న్యాయం జరిగే వరకూ మేము వెనుతిరిగి చూసేది లేదు అని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో రావుల రవిచంద్ర రెడ్డి,మర్రి రంగారావు,మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహమ్మద్,మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,టౌన్ పార్టీ అధ్యక్షులు గూగులోత్ వీరు నాయక్, వార్డు కౌన్సిలర్లు వినయ్ రెడ్డి,దూడే పాక కృష్ణ, తోట శ్రీనివాస్, మేకల సురేష్ సర్పంచులు ఈసం లక్ష్మీనారాయణ ఎదరబోయిన సూరయ్య, బోడ వీరన్న, ఏర్పుల కుమారస్వామి, కందునూరి మహేష్, అంకుష్, హరినాయక్ రవీందర్ రెడ్డి, హుస్సేన్ నాయక్, నాగుల్ మీరా పాషా, బానోత్ వెంకన్న, గణేష్, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం సమీకృత చీడపీడల నిర్మూలన...

- రైతులకు మట్టి నమూనాల సేకరణ నేల సంరక్షణ..
- నానో యూరియా ఉపయోగాలు అవగాహన..
- వ్యవసాయ విస్తరణ అధికారి లావణ్య.



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, మే. 04, తరంగాలు :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన – – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కేసముద్రం మండలం కల్వల రైతు వేదికలో సోమవారం రైతు వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మే 9వ తేదీ వరకు కొనసాగే ఈ ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు రైతులకు సాగు పద్ధతులపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. భూసార పరిరక్షణతోనే మేలైన దిగుబడులు:ఈ సదస్సులో కేసముద్రం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) లావణ్య పాల్గొని రైతులకు పలు కీలక సూచనలు చేశారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ వ్యవసాయం వైపు మళ్లాలని, తద్వారా భూసారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ట్రైకోడెర్మా, సూడోమోనాస్ వంటి జీవన ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. తొలకరి జల్లులు పడగానే జీలుగ, జనుము, పెసర వంటి పచ్చిరొట్ట పంటలు వేసి, పూత దశలో వాటిని భూమిలోనే కలియదున్నడం వల్ల నేలలో సేంద్రీయ పదార్థం పెరుగుతుందని సూచించారు. వరి, మొక్కజొన్న, పత్తి కొయ్యకాల్చకుండా రోటావేటర్లతో భూమిలో దున్నడం వల్ల సేంద్రీయ కార్బన్ శాతం పెరుగుతుందని వివరించారు. మట్టి పరీక్షల ఆధారంగానే ఎరువుల యాజమాన్యం చేపట్టాలని, దీనివల్ల పెట్టుబడి ఖర్చు తగ్గి సమతుల్య పోషణ అందుతుందని తెలిపారు. అలాగే నానో యూరియా, నానో డిఏపిల ప్రాముఖ్యతను వివరించారు. రాబోయే వానాకాలం సీజన్ కోసం మేలైన వరి విత్తన రకాలను ఎంచుకోవాలని కోరారు. ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు. ముఖ్యంగా ఆయిల్ ఫామ్ సాగును విస్తరించడం ద్వారా తక్కువ ఖర్చుతో స్థిరమైన , అధిక ఆదాయాన్ని పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వల సర్పంచ్ వేల్పుల సుజాత, ఉప సర్పంచ్ రవి, వార్డు సభ్యులు గంట రామ్మోహన్ రెడ్డి గంట బాలకృష్ణ రెడ్డి డొనికి యుగంధర్ రైతు సంఘ నాయకులు పెరటి వెంకట్రాం నరసయ్య గంట దామోదర్ రెడ్డి గ్రామ రైతులు గండి శ్రీనివాస్ ఆకుల సుధాకర్ రామచంద్రు అశోకు శ్రీపాల్ రెడ్డి వేణు చింతల రాములు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

